విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7_50	రు. 8_10
3 నెలలకు	22_50	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704944

సంపుటి 25 సంచిక 266 | విజయవాడ 12—1—76 సోమవారం | 6 పేజీలు 25 పైసలు

గోల్కొండ నవాబుల కాలంనాటి రాగిరేకు సేకరణ

మార్కెట్లు, జనవరి 11

మూడు వందల సంవత్సరాల నాటి రాగిరేకును ఒరిస్సా నేత మ్యూజియం అధికారులు యిటీవల సంపాదించారు. ఈ రేకు గోల్కొండ నవాబుల కాలం నాటిదని దాన్ని స్థానిక జర్నలిస్టు సంబల్‌పూర్ జిల్లాలోని పొడబాడి గ్రామంలో సేకరించారు. దీనిపై గోల్కొండ నవాబు అధికార ముద్ర వుంది.

ఇదీలోకం

మీ రచనని ఎన్నుకోలేక పోతున్నాం, ఎందుకంటే..... అందులో రెండర్థాలనిచ్చే పదాలు తగినన్ని పడలేదు.

బర్మా షెల్ స్వాధీనానికి రు. 33.84 కోట్ల విదేశీ మారకం

న్యూఢిల్లీ, జనవరి 11

బర్మా షెల్ నూనెబావి కర్మాగారం దాని మార్కెటింగ్ సంస్థలను స్వాధీనం చేసుకొనేందుకు మొత్తం రు 33 84 కోట్ల విదేశీ మారక ద్రవ్యం వ్యయమౌతుంది బర్మా షెల్‌ను ఇటీవల ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విషయం పాఠకులకు విదితమే.

ఇందులో రు 27.75 కోట్లు నష్టపరిహారం, రు. 6 09 కోట్ల వడ్డీ వుంటుంది.

వచ్చే సంవత్సరం నుండి నాలుగు వార్షిక వాయిదాలలో ఈ మొత్తాన్ని చెల్లించడం జరుగుతుంది చివరి వాయిదా 1980 మార్చి 30 వ తేదీన ప్రభుత్వం చెల్లిస్తుంది

ఈ కంపెనీ స్వాధీనానికి సంబంధించిన బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రతిపాదించవచ్చునని తెలుస్తున్నది.

కంపెనీ స్వాధీనం 1976 జనవరి 1 నుండి అమలులోకి వచ్చినప్పటికి ఈ సంవత్సరం నష్టపరిహారం చెల్లించనవసరంలేదు

బ్యాంకర్లకు 50 లక్షల-బన్నుల క్రూడ్‌ను

అక్రమ లేఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంటుకు పాల్పడే యజమానులపై కఠిన చర్యలు

రాష్ట్రాల కార్మికమంత్రుల సమావేశంలో కేంద్రమంత్రి శ్రీ రఘునాథరెడ్డి ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 11

చట్టవ్యతిరేకమైన, లేఆఫ్‌లు రిట్రెంచ్‌మెంట్లు, మూసివేతలకు పాల్పడే కొంత మంది యజమానుల ప్రమాదకరమైన ధోరణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తర్కులు తీసుకోవాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె వి. రఘునాథరెడ్డి నేడు అన్నారు

రాష్ట్రాల కార్మిక మంత్రుల 27 వ సమావేశంలో ఆయన ప్రసంగించారు. యజమానులు ప్రదర్శించే ఈ ధోరణులు కేంద్ర ప్రభుత్వానికి కొంత ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు.

"యజమానులు పాల్పడే యిలాంటి తర్కులు వారి సామాజిక బాధ్యతాలేమిని ప్రదర్శించుతున్నాయి. పారిశ్రామిక సంస్థలలో ఉద్రిక్తతలకు కారణభూతి మౌతున్నాయి" అని శ్రీ రఘునాథరెడ్డి చెప్పారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం విజయానికి కార్మికుల కీలక పాత్రను పేర్కొంటూ కార్మికులు తన కొరకే కష్టం చేయడమే గాక దేశం కోసంగూడా పనిచేస్తారని అన్నారు

క్రమశక్తి మహోన్నతమైంది క్రమ సమాజం కొరకు, సౌభాగ్యానికి సంపదను సృష్టిస్తుంది" అని రఘునాథరెడ్డి చెప్పారు. తన శక్తిని మరచిపోయి తన స్వంత ప్రయోజనాల కొరకు కృషిచేసే ఒక కార్మిక వర్గం పేరుబడిపోతుంది అన్ని దారిద్రక అవకాశాలను కోల్పోతుంది." అని ఆయన చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు.

"అత్యవసర పరిస్థితికి ముందు రోజుల్లో ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అక్రమంగా లేఆఫ్ పారిశ్రామిక అశాంతి పెద్దఎత్తున విజృంభించింది విచ్ఛిన్నకరవాదుల ఎజెండాలు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించారు భక్తి విశ్వాసాలు మృగ్యం చేశారు

అత్యవసర పరిస్థితి అనంతరం పని రోజులు పడిపోయే ధోరణి తగ్గిపోయింది యాజమాన్యం కార్మికులమధ్య సహకారం, సామరస్యం కలిగించేందుకు వీలైన వాతావరణం సృష్టించబడింది. యంత్రాల పరిశీలనా కార్యక్రమాలు పెరిగాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం, కార్మిక చట్టాల ఉల్లంఘనల కేసులనమోదు పూర్వం కంటే యెక్కువైనాయి

ప్రభుత్వ రంగంలో పరిగా పనిచేయడం లేదని చెబుతూ వస్తున్న దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో పనిమంచిన కార్మిక సంబంధాలు పెద్దయెత్తున మెరుగుపడుతున్నాయని పరిశీలనగా ఉత్పత్తి గణనీయంగా అధికంగా జరుగుతున్నదని ఆయన చెప్పారు.

పారిశ్రామిక సంస్థలు పని చేయడం వల్ల సరైన సాంఘిక అవగాహన సానుభూతి వల్ల వ్యక్తులను ఉద్యోగులను ఎంపిక చేయడం అవసరమని అన్నారు. ఇందుకోసం అవసరమైతే సమస్యలను చిక్కులను ఎదుర్కొంటున్న వర్గాలనుండి అభ్యర్థుల ఎంపిక చేయడం అవసరమని అన్నారు. ఎందుకంటే కేవలం కార్మికులకే యజమానులకు సమస్యలను చిక్కులను అర్థం చేసుకోగలరని చెప్పారు

పంచాయతీలవంటి వికేంద్రీకరింపబడిన పరిపాలనా సంస్థలకు కూడా ఇటువంటి వ్యక్తులనే ఎంపిక చేయడం అవసరమని అన్నారు

పరిపాలనా సంస్కరణలకు సంబంధించి అనుసరించవలసిన మరో ముఖ్యమైన అంశమేమిటంటే పరిపాలనా సంబంధమైన పద్ధతులను సులభతరం చేయడమని అన్నారు ఈ విషయంలో తీవ్రమైన తర్కులు తీసుకోకపోయినట్లయితే "రెడ్ టేపిజాన్ని" నిర్మూలించలేమని అన్నారు.

ఈ విషయంలో సర్వీసు అన్నైజేషన్లు నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించవలసి వుందని చెప్పారు. అయితే ఈ సంస్థలు అలాంటి పాత్రను నిర్వహించడం లేదన్నారు.

రిక్రూట్‌మెంట్ పద్ధతుల్లో మౌలిక మార్పుల ఆవశ్యకత

శ్రీ అచ్యుతమీనన్

తిరువనంతపురం, జనవరి 11

వర్మమెంట్ సర్వీసులకు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి అనుసరించే పద్ధతులలో మౌలికమైన మార్పు, పరిపాలనా వికేంద్రీకరణ జరగవలసి ప్రభుత్వంలో ప్రజలు పాల్గొనాలన్న లక్ష్యం నెరవేరేందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ తెలియచేశారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఈ విషయంలో రాజకీయ పార్టీలు, వివిధ సర్వీసు అర్హత వైజ్ఞానిక పాత్రను నిర్వహించవలసి వుందని అన్నారు.

సామాన్య మానవుని సమస్యల వల్ల సరైన సాంఘిక అవగాహన సానుభూతి వల్ల వ్యక్తులను ఉద్యోగులను ఎంపిక చేయడం అవసరమని అన్నారు. ఇందుకోసం అవసరమైతే సమస్యలను చిక్కులను ఎదుర్కొంటున్న వర్గాలనుండి అభ్యర్థుల ఎంపిక చేయడం అవసరమని అన్నారు. ఎందుకంటే కేవలం కార్మికులకే యజమానులకు సమస్యలను చిక్కులను అర్థం చేసుకోగలరని చెప్పారు

పంచాయతీలవంటి వికేంద్రీకరింపబడిన పరిపాలనా సంస్థలకు కూడా ఇటువంటి వ్యక్తులనే ఎంపిక చేయడం అవసరమని అన్నారు

పరిపాలనా సంస్కరణలకు సంబంధించి అనుసరించవలసిన మరో ముఖ్యమైన అంశమేమిటంటే పరిపాలనా సంబంధమైన పద్ధతులను సులభతరం చేయడమని అన్నారు ఈ విషయంలో తీవ్రమైన తర్కులు తీసుకోకపోయినట్లయితే "రెడ్ టేపిజాన్ని" నిర్మూలించలేమని అన్నారు.

ఈ విషయంలో సర్వీసు అన్నైజేషన్లు నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించవలసి వుందని చెప్పారు. అయితే ఈ సంస్థలు అలాంటి పాత్రను నిర్వహించడం లేదన్నారు.

'నన్ను రాజకీయాల్లో ప్రవేశపెట్టింది లాల్ బహదూర్ శాస్త్రి'

శ్రీమతి గాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11

శ్రీమతి ఇందిరాగాంధీని తిరిగి రాజకీయాల్లోకి తీసుకువచ్చింది కీర్తిశేషులు లాల్‌బహదూర్ శాస్త్రి

ఈ విషయాన్ని ప్రధానమంత్రియే స్వయంగా ఇక్కడ జరిగిన లాల్‌బహదూర్ శాస్త్రి జన్మ వర్ధంతి వార్షికోత్సవ సభలో తెలియచేశారు. ఈ సభకు ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అధ్యక్షత వహించారు.

అప్పటి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీయు ఎస్ ధేబర్ కు తనను తిరిగి రాజకీయాల్లోకి తమకు రావలసిందిగా మూడున్నర యిచ్చినారు లాల్‌బహదూర్ శాస్త్రియేనని శ్రీమతి గాంధీ అన్నారు. రాజకీయాల్లోకి రావలసిందిగా శ్రీ ధేబర్ సూచించగా తాను విముఖురాలనని, అయితే లాల్‌బహదూర్ శాస్త్రియే ఈ సూచన చేయగా విముఖురాలనలేదు పోయానన్నారు. ఈ సంవత్సరం ఏ సంవత్సరంలో జరిగిందో శ్రీమతి గాంధీ చెప్పలేదు అయితే శ్రీధేబర్ 1960 దశకం మధ్యభాగంలో కాంగ్రెసు అధ్యక్షులుగా వున్నారు.

'సైలెన్స్ సేవింగ్స్' అకౌంట్ల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, జనవరి 11

పోస్టు ఆఫీసులలో ఆరు సంవత్సరాల పాటు జాలాదేవీలు జరపనివో "సైలెన్స్ అకౌంటు"గా పరిగణించే సేవింగ్స్ ఖాతాలను పునరుద్ధరించేందుకు కంపెనీ పాలన శాఖ తర్కులు తీసుకుంటున్నది

మొత్తం 288 లక్షల సేవింగ్స్ అకౌంటర్లలో దాదాపు 15 లక్షల సైలెన్స్ అకౌంటర్లు వున్నాయి ఈ సైలెన్స్ అకౌంటర్లలో మొత్తం రు 2 4 కోట్ల డిపాజిట్లు వున్నాయని అధికార ప్రతినిధులు తెలియ చేశారు

ఢిల్లీ పోస్టల్ సర్కిల్ నిర్వహించిన సర్వేలో రు. 5000 లకు మించి డిపాజిట్లు వున్నసైలెన్స్ అకౌంటర్లు 298 వరకు వున్నాయి ఖాతాలను పునరుద్ధరించవలసిందిగా కోరుతూ వీరికి లేఖలు రాయటం జరిగింది అయితే వారిలో 41 మంది గతంలో చెప్పిన అడ్రసులలో లేనందున ఆ ఉత్తరాలు తిరిగి వచ్చాయి ఐదుగురు చనిపోయారు 13 మంది తమ ఖాతాలను పునరుద్ధరించారు

సేవింగ్స్ వ్యాపారం విస్తృతమవుతున్నందున పిల్లలకి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసిన అవసరం కూడా పెరిగింది అధికారం 25 వేలమంది క్లర్కులు సూపర్వైజరీ సిబ్బందికి శిక్షణ యివ్వటం జరుగుతుంది. ఇందుకుగాను రు. 49 లక్షలు కేటాయించారు.

సర్వే సెటిల్‌మెంట్ పనులకు అత్యంత ప్రాధాన్యత

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉద్ఘాటన

హైద్రాబాద్, జనవరి 11

రాష్ట్రంలో వ్యవసాయ సంస్కరణల అమలు దృష్ట్యా సర్వే సెటిల్‌మెంట్ పనికి ఎంతో ప్రాధాన్యత వుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు తెలియజేశారు.

భూములకు సంబంధించిన రికార్డులలో పరిహరంగా లేకపోయినట్లయితే, ప్రభుత్వ భూములకు పట్టాలను పొందిన ప్రజలు వాస్తవంగా లాభం పొందలేరని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రాంతంలోని సర్వే సెటిల్‌మెంట్స్, భూమి రికార్డుల శతదినోత్సవాలకు అయిన ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా తెలియజేశారు. తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘం ఆధ్వర్యాన ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి

యూనియన్ అధ్యక్షులు శ్రీ కె రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా తీసుకరాబడిన సావనీరును రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి విడుదల చేశారు.

ఇంతవరకు 8 లక్షల హెక్టార్ల భూమిని పేదలకు పంపకం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. భూసంస్కరణల చట్టం అమలు వల్ల మిగిలే భూమి పంపిణీ జూన్ నెలనాటికి పూర్తి కాగలదని అన్నారు.

సర్వే, సెటిల్‌మెంట్ పనులను ఆధునికీకరణ చేయడం అవసరమని చెప్పారు. సర్వే మ్యాపుల డ్రాయింగ్, ప్రింటింగ్ కార్యక్రమాలకు అవసరమగు ఆధునాతన యంత్ర పరికరాల ఉత్పత్తికి అవసరమగు అదిక సహాయాన్ని సమకూర్చడం జరుగుతుందని అన్నారు. ఈ విభాగం కేంద్ర కార్యాలయ భవన నిర్మాణాన్ని త్వరలో చేపడతామని, మూడు సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు

ఈ శాఖలో పదోన్నతులు సంభవించి పోయాయని, ప్రమోషన్లు, రిక్రూట్‌మెంట్ అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ఇటీవల తర్కులు తీసుకున్నదని అన్నారు.

రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మొత్తం భూమిలో 60 శాతం ఒకటి నుండి నాలుగు హెక్టార్లు గల రైతుల చేతిలోనే వుందని తెలియచేశారు. సర్వేడిపార్టుమెంటు భూస్వాములకు కాకుండా వీరికి సేవ చేయాలని అన్నారు.

రాష్ట్ర ప్రణాళికపై 16 న చర్చలు

కర్నూల్, జనవరి 11

1976-77 రాష్ట్ర వార్షిక ప్రణాళికపై జనవరి 16 వ తేదిన కేంద్ర నాయకులు ప్రణాళికా సంఘంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఆర్థిక మంత్రి శ్రీ పి రంగారెడ్డి ఢిల్లీలో చర్చలు జరుపుతారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి రంగారెడ్డి నేడిక్కడ పైవివరాలను తెలియజేశారు 1976-77 వార్షిక ప్రణాళిక పెట్టుబడులను రు 215 కోట్లకు పెంచాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నదని ఆయన తెలియజేశారు ప్రస్తుత సంవత్సరం ప్రణాళిక పెట్టుబడులు రు 190 కోటు

ప్రస్తుత సంవత్సర వార్షిక ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం రు. 153 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రణాళికా వ్యయంలో మూడు వంతులు వ్యవసాయం విద్యుత్, నీటి పారుదల పథకాలకు వినియోగించాలని చెప్పారు.

గ్రామీణప్రాంతాలకు అందుబాటుగా శస్త్ర చికిత్స సౌకర్యాలు

ప్రథమ అంతర్జాతీయ మహాసభను ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ పిలుపు

బొంబాయి, జనవరి 11

భారతదేశంలో కోట్లమందికి మాత్రమే గాక గ్రామాలలో జీవించే 80 శాతం ప్రజలకు అందుబాటులోవుండే విధంగా ఆధునిక శస్త్ర చికిత్స పద్ధతులను రూపొందించాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్‌సింగ్ నేడిక్కడన్నారు.

శస్త్ర చికిత్సపై ప్రప్రథమ అంతర్జాతీయ మహాసభను ఆయన ప్రారంభించారు బొంబాయి అస్పత్రుల సంస్థకు చెందిన బొంబాయి అస్పత్రుల వైద్య పరిశోధనా కేంద్రం యీ మహాసభను నిర్వహిస్తున్నది

ఆధునికమైన చికిత్స సౌకర్యాలున్న పెద్ద పెద్ద నగరాలకు సామాన్య మానవుడు వెళ్ళే స్థితిలో లేనందువల్ల తాలూకా ప్రాథమికఆరోగ్య కేంద్రాలలో ఆధునిక శస్త్ర చికిత్స సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు

ఈ మహాసభకు ప్రసంగ విఖ్యాత శస్త్ర చికిత్స వైద్యులు హాజరవుతున్నారు. జనవరి 16 వరకు యిది జరుగుతుంది, మన దేశంలోని ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యులు కూడా హాజరవుతున్నారు

ప్రముఖులలో డాక్టర్ క్రిస్టియన్ బర్నార్డ్ (దక్షిణ ఆఫ్రికాకు చెందిన గుండెమార్పిడి శస్త్ర చికిత్స వైద్యుడు) డాక్టర్ సీయిట్ ఓహోమారి (జపానుకు చెందిన ప్లాస్టిక్ సర్జన్) విలియం డిట్మ్యూ ముషన్ (ఇంగ్లండ్) ప్రభృతులు వున్నారు.

అస్ట్రేలియా మెక్సికో, బెల్జియం, గ్రీస్, ఇథియోపియా, లిబియా, ఇరాన్, తైవాన్, హాంకాంగ్, శ్రీలంకలకు చెందిన వారున్నారు.

వైద్యం, విజ్ఞాన శాస్త్రానికి చెందిన వివిధ శాఖలలో మహోదృతమైన కేంద్రాలు యీ నాడున్నాయని డాక్టర్ కరణ్‌సింగ్ అన్నారు.

ఈక్వెడార్ అధ్యక్షుని రాజీనామా

క్విటో, జనవరి 11

ఈక్వెడార్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు జనరల్ గిల్లెర్మో రోడ్రిగూజ్ లారా నేడు ప్రకటించారు.

"పరిపాలనా బాధ్యతలనుండి నన్ను తప్పించవలసిందిగా కోరాను" అని పత్రికలకు విడుదల చేసిన నాలుగు పేజీల ప్రకటనలో ఆయన తెలిపారు

1972 లో తిరుగుబాటుద్వారా అధికారంలోకి వచ్చిన లారాను అధికారంనుండి తొలగించేందుకు చాలాకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అంగోలాలో పాపులర్ మూవ్‌మెంటు గుర్తింపు అవశ్యకత

ఆఫ్రికా రాజ్యాల ఐక్యతాసంస్థలో జాత్యహంకారుల ఏజెంట్లకు స్థానంలేదని మొజాంబిక్ అధ్యక్షుని స్పష్టీకరణ

అడీస్‌అబాబా జనవరి 11

అంగోలాలో పాపులర్‌మూవ్‌మెంటు నాయకత్వాన ఏర్పడిన ప్రజారిపబ్లిక్‌ను తక్షణం గుర్తించాలని మొజాంబిక్ అధ్యక్షులు మిచెల్ నిన్న ఆఫ్రికా రాజ్యాల ఐక్యతా సంస్థ శిఖరాగ్ర సమావేశంలో డిమాండ్ చేశారు

యస్, యల్. యన్. ఎ యూనిటీ లా రెండూ దక్షిణాఫ్రికా ఏజెంటు సంస్థలని స్పష్టీకరించారు

ఆయన ప్రసంగించుతుండగా పలువురు ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు

మిచెల్ యిలా అన్నారు:

అంగోలాలో దక్షిణాఫ్రికా జరిపిన దురాక్రమణ దౌర్జన్యం అస్వీకరమైన దేమీకాదు జాత్యహంకారుల ఆడ్డమే యిది ఈ దురాక్రమణను బహిరంగంగా విస్పష్టంగా ఖండించడం ఆఫ్రికా ప్రజల కర్తవ్యం స్వాతంత్ర్యపు మార్గాన్ని సుగమం చేసిన అందరినీ ఖండించాలి వారు ఆఫ్రికా ప్రజల ద్రోహులు'

మిచెల్ అంగోలా పోరాట సంస్థల నాయకులు సావంబి రాబర్టో తర్కులను ప్రస్తావిస్తూ వారు ఆఫ్రికా ప్రజలకు శత్రువై దక్షిణాఫ్రికా నాయకులు హాలిన్ రాబర్టో డోసాంటోస్ సాంచిలు ఆఫ్రికా రాజ్యాల ఐక్యతాసంస్థ శిఖరాగ్ర సమావేశానికి పరిశీలకులుగా హాజరు కావడంవల్ల అనేక దేశాల ప్రతినిధులు విస్మయం తాలూ తెలిపారు.

అంగోలా సమస్యపై తర్కించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన విషయం పాఠకులకు ఎరిగినదే

పాపులర్‌మూవ్‌మెంటుప్రతినిధులు మాదిరిగా యీ మహాసభకు వారుగూడా హాజరయ్యే హక్కువుందని, ఆఫ్రికా రాజ్యాల ఐక్యతా సంస్థ యీ సంవత్సర అధ్యక్షుడు ఉగాండా అధ్యక్షుడు ఇదిఅమిన్ ఖుకాయిం చారు

సావాంబి, రాబర్టోలు చర్చలను వింటారని అమిన్ అన్నారు

రాయిటర్ విలేకరి యింకా యిలా వ్రాస్తున్నారు

అధ్యక్షుడు అమిన్ యిలా అన్నారు:

'సమాన హోదాలో మీ తరపున వారిని నేను ఆహ్వానించాను. ఒకరి నొకరు విమర్శించుకోడానికి మనం యిక్కడకు రాలేదు

అంగోలా సమస్యకు పరిష్కారం అన్వేషించేందుకు యిక్కడకు వచ్చాం

ఆఫ్రికా నాయకులు ఆఫ్రికా సమస్యలను పరిష్కరించాలి. మనం బుద్ధిమంతులు ఉపయోగించాలి'

శిఖరాగ్ర సభకు మొత్తం 10 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు.

ప్రారంభ ఉపన్యాసాల అనంతరం సమావేశం వాయిదాపడింది

సెంఘూల్ రాజీనామా

సెనగల్ అధ్యక్షుడు లియోపోల్డ్ సెంఘూల్ ప్రసంగిస్తూ అంగోలాలో ఏదో ఒక విముక్తి సంస్థను గుర్తించడం ఐక్యతా సంస్థను ఉల్లంఘించడం అని అయాచిత సలహా నిచ్చారు

అక్కడ ఎన్నికలు జరిపించాలని అన్నారు

బట్సోవాన అధ్యక్షుని స్పష్టీకరణ

బట్సోవాన్ అధ్యక్షుడు సెరెట్సెకుమా ప్రసంగిస్తూ జాత్యహంకార దక్షిణాఫ్రికా అంగోలాలో జరిపిన కిరాతక దాడిని ఖండించారు

అమిన్ అయాచిత సలహాలు

అంగోలాలోని పోటీ విమోచన సంస్థ శుద్ధి చేయాల కర్మాగారం, అయిదు పోర్టు ఇన్‌స్టలేషన్లు, 73 డిపోలు, 3175 బిల్లర్ అమ్మకం డిపోలు వున్నాయి.

భారత ప్రతినిధివర్గం కరాచీ చేరిక

న్యూఢిల్లీ, జనవరి 11

భారత వాణిజ్య ప్రతినిధివర్గం నేడు కరాచికి చేరుకున్నదని పాకిస్తాన్ రేడియో తెలియచేసింది ఈ ప్రతినిధి వర్గానికి భారత ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ పి.నోడ భరేశా నాయకత్వం వహిస్తున్నారు

రాబోయే రోజులలో పాక్ అధికారులతో ప్రతినిధివర్గం చర్చలు జరుపుతుంది

5 వేల టన్నుల దుక్కుయిసుమూ, 250 టన్నుల బీడీ ఆకులను భారత దేశం నుండి దిగుమతి చేసుకొనేందుకు బుధవారం నాడు పాకిస్తాన్ ఒప్పందం చేసుకుంటుందని పాక్ రేడియో తెలిపింది

దేశాభివృద్ధి అంశాలపై కేంద్రీకరణ : శ్రీ జగన్మోహనరెడ్డి విజ్ఞప్తి

హైద్రాబాద్, జనవరి 11

గ్రామీణ ప్రాంతాలతో సమన్వితసంబంధాలు ఏర్పాటు చేసుకొని, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కేంద్రీకరించి పనిచేయాలని అన్ని స్థాయిలలోని పరిపాలనాధికారులకు ఉస్మానియా యూనివర్శిటీ వైస్-చాన్సలర్ శ్రీ పి జగన్మోహనరెడ్డి నేడు పిలుపునిచ్చారు.

పర్సనల్ అడ్మినిస్ట్రేషన్‌పై మొదటి కొమ్మిది రోజుల కోర్సును జగన్మోహనరెడ్డి, ప్రారంభించారు ఈ కోర్సును ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ రిసర్చ్ యూనియన్ కాలేజ్ పైన్ క్రమేపరియట్ శాఖ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 14 దక్షిణ రాష్ట్రాలు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతం సహకరిస్తున్నాయి

శాంతి భద్రతల పాలనా యంత్రాంగం నుండి సంక్షేమ రాజ్యంలోని పరిపాలనా యంత్రాంగానికి పరివర్తనను ఆయన వివరిస్తూ వివిధ రంగాల అధికారులమధ్య సహకారం, అనుభవ మార్పిడి అవసరం అని ఆయన అన్నారు.

సంక్షేమ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రయత్నించే ప్రజాతంత్ర ప్రభుత్వ వ్యవస్థకు సాంఘికఅసమానతలు, దారిద్ర్యం, రాజకీయఅందోళనలు, మత సంపర్కణలు కార్మిక అశాంతి, విద్యార్థి క్రమశిక్షణా రాహిత్యం తదితర సమస్యలు ఉత్పన్నమౌతాయని అన్నారు.

ఈ అంశాల కారణంగా పరిపాలనా యంత్రాంగంలో పనిచేసేవారు కొత్త పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించాలి వుంటుంది. కొత్త బాధ్యతలను స్వీకరించవలసివుంటుందని అని చెప్పారు

సమస్యను అక్షయ శక్తితో పరిశీలించాలని అన్నారు.

కొడ్డు డైరెక్టర్ ప్రొఫెసర్ యం ఎ. ముత్తలిబ్ ప్రసంగిస్తూ పరిపాలనా యంత్రాంగంలో పనిచేసేవారు పునరంకితభావంతో కృషి చేయాలని చెప్పారు

గురవయ్య...మిల్లిగాబిచ్చం పెయ్యనిలోభి!
ఇంటినిండా నిరి మూలుగుతుంది!
గ్రామాభ్యుదయానికి చందాయివ్వమంటే
కాళ్లు పట్టుకుంటాడు...ప్రాణాలయినా
ఇస్తానంటాడు! కాని చందామాత్రం ఇవ్వడు!
కొత్తని కుట్టించుకుంటే ఖర్చని
బరిగిన పాత బాక్కాయే వేసుకుంటుంటాడు
అంతటి లోభికి లచ్చి అంటే
వల్ల మాలిన మోజు. చెయ్యి పెయ్యి బోతే
చదరించుకునే లచ్చిని మచ్చిక చేసుకోవాలని
పన్నిన గురవయ్య పన్నాగాన్ని ఇంటి మంగలి
కనిపెట్టాడు! వన్నాళ్లుగా తన వడ్డీ తీరకుండా
పీడించుకు తింటున్న గురవయ్య పని
పట్టాలనుకున్నాడు....

ప్రతి గ్రామంలోనూ కనిపించే
మరో మూడు సహజమైన పాత్రలు!
చూడండి....

కృష్ణా సమర్పణం పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్

పాడిపంటలు

ఉత్కృష్టమైన కలర్స్

ఇందిరా జి ఆదినారాయణ రావు బంగారు పతకం పిచ్చయ్యశేఖరరెడ్డి బి.ఎ. శ్రీనివాస్ జి హనుమంతరావు

జనవరి 14 ఉదయం ఆటతో... విడుదల!

తారకరామ . నవభారత్ శ్రీతారకరామ

ది విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు విజయవాడ

బ్రాంచీలు జగ్గయ్యపేట, నూజివీడు, పుయ్యూరు, తిరువూరు, నందిగామ, గన్నవరం, హనుమాన్‌జంక్షన్.

ఈ బ్యాంకుయొక్క 8 వ బ్రాంచిఆఫీసు ది 12-1-76 సోమవారం

మైలవరములో

గౌ॥ శ్రీ చనుమోలు వెంకటరావు గారిచే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పి డబ్ల్యూడి రహదారులు, భవనములు శాఖామాత్యులు)

ప్రారంభించబడును

'ఎ' క్లాసు సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు.

అస్థిరకములు బ్యాంకింగ్ సౌకర్యములు కలవు డిపాజిట్లపై సరళమైన వడ్డీ లభించును ఖాతాదారులు మా సేవలు వినియోగించుకొన ప్రార్థన.

సూర్యదేవర వెంకటకృష్ణమూర్తి కార్యదర్శి! చనుమోలు వెంకయ్య, అధ్యక్షులు

1700 ఎకరాల ద్రాక్షారం, కనుపర్తి బంజర్లు తక్షణం స్థానిక పేదలకు పట్టాలకివ్వాలి !

బంజరు సాగుదార్ల మహాసభ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు జనవరి 11

ప్రకాశంజిల్లా, ఒంగోలు తాలూకా కనుపర్తి గ్రామ రెవిన్యూలోని ద్రాక్షారం బంజరు 1200 ఎకరాలను కనుపర్తి రెవిన్యూలోని మరో 500 ఎకరాలను తక్షణం స్థానిక పేదలకు పట్టాలివ్వాలని బంజరు సాగుదార్ల మహాసభ ప్రభుత్వాన్ని కోరింది

ఈ మహాసభ జనవరి 9 వ తేదీ శ్రీ కోమండ్ల నుర్నారెడ్డి అధ్యక్షతన కనుపర్తి గ్రామంలో ద్రాక్షారం వద్ద జరిగింది 200 మంది సాగుదార్లు హాజరైనారు

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ పుల్లయ్య పి కొట్టేశారు మహాసభ ప్రాముఖ్యతను వివరించి నాయకులను ఆహ్వానించారు

జిల్లా వ్యవసాయ కార్మికుల పని కార్యదర్శి శ్రీ మిడసల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ద్రాక్షారంలోవున్న 2 వందల ఎకరాల బంజరు భూమిని ద్రాక్షారం పంచాయితీ 30 సంవత్సరాలుగా ప్రభుత్వం లీజుకు యిచ్చిందని, దానిలో కొద్దిపాటి చెరువును త్రవ్వి దాని ద్వారా లక్షల రూపాయలను గడిస్తూ పేద ప్రజలను ఎవ్వరిని దానిలోకి ప్రవేశించనివ్వకుండా అనేక యిబ్బందులు కలిగిస్తుంటేవారనీ అన్నారు స్థానిక పేదప్రజలు అడుకట్టని స్వామిరెడ్డి

(మిగతా 9 వ పేజీలో)

లెనిన్ సమాధివద్ద భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి వర్గం

సోవియట్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ స్వర్ణోత్సవాలు

మాస్కో జనవరి 7 హోజరయ్యారు

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు సోవియట్ యూనియన్‌లో వారం రోజుల పాటు జరిగాయి మూడు శాస్త్రీయ సంస్థలు సంయుక్తంగా భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలను నిర్వహించాయి ఓరియంటలిస్టుల సంస్థలో ఆ ముం బా విశ్వవిద్యాలయంలో ఫ్రెండ్‌షిప్ హౌస్‌లో స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని సభలు జరిగాయి

డిసెంబరు 26 వ తేదీన స్వర్ణోత్సవాల సందర్భంగా భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితికి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ పంపిన సందేశాన్ని ప్రావ్దా మొదటి పేజీలో ప్రచురించింది భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి రాజేశ్వరరావు వ్యాసాన్ని ప్రావ్దా ప్రముఖంగా ప్రచురించింది. డిసెంబరు 25 వ తేదీ సాయంత్రం మాస్కో రెడియో కేంద్రం శ్రీ రాజేశ్వరరావుతో ఇంటర్వ్యూను ప్రసారం చేసింది

ఈ సందర్భంగానే భారత కమ్యూనిస్టు పార్టీ 10 వ మహాసభ డాక్యుమెంట్లను రష్యన్ భాషలోకి తర్జుమా చేసి 250 పేజీల పుస్తకాన్ని ప్రచురించారు పుస్తకంలో భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ డాంగే అధ్యక్షోపన్యాసం, జాతీయ సమితి రాజకీయ నివేదిక, యితర నివేదికలు తీర్మానాలు వున్నాయి విజయవాడ మహాసభకు హాజరైన సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం నాయకులు ఉజ్బెకిస్తాన్ కమ్యూనిస్టుపార్టీ ఎఫిమ కార్యదర్శి రషీదుల్ ప్రసంగం కూడా అందులో వుంది.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం - లెనినిజం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్ నేషనల్ వర్కింగ్ క్లాస్ మూవ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లు సంయుక్తంగా నిర్వహించిన భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలకు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం హాజరైంది. ఈ ప్రతినిధి వర్గంలో భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కేంద్ర కార్యవర్గ సభ్యులు త్రియుతులు ఎస్ జి. సర్దేశాయ్ కాశీనాథ్ తక్లాలు వున్నారు. ఉత్సవాలకు హాజరైన వారిలో అనేకమంది పోయిట్ పండితులు, భారత కమ్యూనిస్టులు, స్నేహితులున్నారు

సమావేశానికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మార్క్సిజం లెనినిజం డైరెక్టర్ ఎ జి ఎగొరోవ్ అధ్యక్షత వహించారు భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల చారిత్రాత్మక ప్రాధాన్యతను ఆయన వివరించారు భారత కమ్యూనిస్టుపార్టీ ఏర్పడినప్పటి నుండి లెనిన్ అందించిన సహాయాన్ని వివరించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితికి విప్లవాభివందనములు తెలియజేస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది

భారతీయ విద్యార్థుల విద్యార్థినుల సాంస్కృతిక బృందం భారత విప్లవగేయాలను ఉత్తేజకరంగా పాడారు ప్రేక్షకులు అంతర్జాతీయ గేయాన్ని ఆలపించడంతో సమావేశం ముగిసింది

ఢిల్లీలో 500 మంది కార్మికులు, యువకులు వివిధ రంగాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు

మార్కెట్ సెంటర్‌లో శ్రీ గిరి ప్రసాద్ ఎర్రజండాను ఎగురవేశారు

సాయంత్రం జరిగిన సభకు 2 వేలమంది ప్రజలు హాజరయ్యారు

సభకు శ్రీ నూతి వెంకటరావు అధ్యక్షత వహించారు. శ్రీ వెంపటి న్యూనారాయణ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు

శ్రీ గిరి ప్రసాద్ మాటాడుతూ భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్ర, పార్టీ జరిపినపోరాటాలు, భవిష్యత్ కార్యక్రమాన్ని వివరించారు.

తరువాత జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పుచ్చాడ నాగేశ్వరరావు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు ప్రాధాన్యతను వివరించారు

శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ రజబలి దేశ, అంతర్జాతీయ పరిస్థితులు వివరించారు.

సభానంతరం రామకృష్ణపురం బుర్రకథ దళంచే పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పబడింది.

సూర్యాపేట తాలూకాలో

నెల్లూరుజిల్లా సూర్యాపేట తాలూకాలో భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు జరిగాయి

డిసెంబర్ 18 న తాలూకా కమ్యూనిస్టు సమితి జనరల్‌బాడీ సమావేశం పోలూడులో కార్యదర్శి శ్రీ కె కోదండరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి రామకోటయ్య, జిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ యం చిదంబరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కోదండరామిరెడ్డి స్వర్ణోత్సవప్రాధాన్యతను, తాలూకాలో చేపట్టవలసిన భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి ప్రసంగించారు

19 వ తేదీన మోంబట్టి, 20 వ తేదీన రామనెల్లూరు, 22 న దేగావారి ఖండ్రిగ్రామ, అడరోజున తాల్వాయిపాడు, 23 న అత్తలపాలెం, మన్నారుబోలూడు, వాటంబేడు గ్రామాల్లో స్వర్ణోత్సవం సందర్భంగా సభలు సమావేశాలు ఉత్తేజంగా జరిగాయి.

అనంతరం జిల్లాలో 15 వందల పార్టీ సభ్యత్వాలను చేర్చించాలని 50 వేల రూపాయల పార్టీనిధిని జనవరిలోగా వసూలుచేయాలని నిర్ణయించారు

పాల్వంచలో స్వర్ణోత్సవ సభ

పాల్వంచ, జనవరి 11

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా డిసెంబరు 28 న అమ్మంగల్లా పాల్వంచలో పెద్ద ఎత్తున, బహిరంగ సభజరిగింగాయి

గ్రామమంతా ఎర్రజండా తోరణాలతో, ధ్వజాలతోను అలంకరించారు. వర్తక సంఘం కాక్ మార్కెటింగ్ అసోసియేషన్ వారు ప్రత్యేకంగా పెద్ద పెద్ద బ్యానర్లు వ్రాయించి స్వర్ణోత్సవాలకు తమ తోడ్పాటును ప్రకటించారు

ఎ ఐ టి యు. సి నాయకత్వాన గల సంయుక్త కార్మికసంఘాల కమిటీ తరపున మెయిన్ రోడ్డుపై గేటు నిర్మాణం జరిగింది స్వర్ణోత్సవాలను గురించి పాల్వంచ చుట్టు ప్రక్కల 30 గ్రామాల్లో ప్రచారం జరిగింది ఈ పనికి శ్రీ నూతి వెంకట్రావు నాయకత్వం వహించారు

కమ్యూనిస్టు నాయకులు శ్రీ గిరిప్రసాద్, శ్రీ రణబలి శ్రీ పుచ్చాడి నాగేశ్వరరావు లకు ఘనంగా స్వాగతం చెప్పిన తరువాత గ్రామంలో ఊరేగింపు జరిగింది

ఊరేగింపులో 500 మంది కార్మికులు, యువకులు వివిధ రంగాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు

మార్కెట్ సెంటర్‌లో శ్రీ గిరి ప్రసాద్ ఎర్రజండాను ఎగురవేశారు

సాయంత్రం జరిగిన సభకు 2 వేలమంది ప్రజలు హాజరయ్యారు

సభకు శ్రీ నూతి వెంకటరావు అధ్యక్షత వహించారు. శ్రీ వెంపటి న్యూనారాయణ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు

శ్రీ గిరి ప్రసాద్ మాటాడుతూ భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్ర, పార్టీ జరిపినపోరాటాలు, భవిష్యత్ కార్యక్రమాన్ని వివరించారు.

తరువాత జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పుచ్చాడ నాగేశ్వరరావు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు ప్రాధాన్యతను వివరించారు

శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ రజబలి దేశ, అంతర్జాతీయ పరిస్థితులు వివరించారు.

సభానంతరం రామకృష్ణపురం బుర్రకథ దళంచే పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పబడింది.

సూర్యాపేట తాలూకాలో

నెల్లూరుజిల్లా సూర్యాపేట తాలూకాలో భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు జరిగాయి

డిసెంబర్ 18 న తాలూకా కమ్యూనిస్టు సమితి జనరల్‌బాడీ సమావేశం పోలూడులో కార్యదర్శి శ్రీ కె కోదండరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి రామకోటయ్య, జిల్లా వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ యం చిదంబరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కోదండరామిరెడ్డి స్వర్ణోత్సవప్రాధాన్యతను, తాలూకాలో చేపట్టవలసిన భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి ప్రసంగించారు

19 వ తేదీన మోంబట్టి, 20 వ తేదీన రామనెల్లూరు, 22 న దేగావారి ఖండ్రిగ్రామ, అడరోజున తాల్వాయిపాడు, 23 న అత్తలపాలెం, మన్నారుబోలూడు, వాటంబేడు గ్రామాల్లో స్వర్ణోత్సవం సందర్భంగా సభలు సమావేశాలు ఉత్తేజంగా జరిగాయి.

నిజామాబాద్ పట్టణంలో స్వర్ణోత్సవాలు

నిజామాబాద్, జనవరి 9

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా డిసెంబరు 28 వ తేదీన నిజామాబాద్ టౌన్ హాలులో జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయకార్యదర్శి శ్రీ నెంకట రెడ్డి అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం జరిగింది

సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ పుట్టిన నాటి నుండి నేటి వరకు ఏ విధంగా ప్రగతిశీల ఉద్యమాలను నిర్వహించింది వివరించారు

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు (యం యల్ సి) శ్రీ కె యెల్. మహేంద్ర ప్రసంగిస్తూ భారతదేశ స్వాతంత్ర్యానికే ముప్పు తెలవాలని దుష్టశక్తులపుట్టి జె పి సర్వహితాన్ని మితవాద అభివృద్ధి కిరోధక ఉద్యమ విధానాన్ని గురించి వివరిస్తూదేశికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ నడిపిన ఉద్యమాల గురించి వివరించారు

జిల్లా వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమూరి బలరామయ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ఉద్యమాలను ఎటిస్థం చేయవలసిన అవసరాలను ఎంతయినా ఉందన్నారు.

50 వేల రూపాయల పార్టీ నిధి

నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

నిజామాబాద్, జనవరి 11

నిజామాబాద్ జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం శ్రీ టి రామకృష్ణయ్య అధ్యక్షతన డిసెంబరు 28 వ తేదీన జరిగింది

ఎడిటర్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత స్థితిలో మన పార్టీ ఉద్యమాలు పెరుగుతుందుకో వాల్సిన అవసరాలు ఎంతయినా వుందని వీటికి పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు ఎంతో కృషి చేయాలన్నారు

జిల్లాపార్టీ నిర్మాణ పనిపై తర్వాత తరువాత విజయాలను సాధించగలిగిన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితికి విప్లవాభివందనములు తెలియజేస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది

జాతీయ విద్యార్థుల విద్యార్థినుల సాంస్కృతిక బృందం భారత విప్లవగేయాలను ఉత్తేజకరంగా పాడారు ప్రేక్షకులు అంతర్జాతీయ గేయాన్ని ఆలపించడంతో సమావేశం ముగిసింది

ఫ్రెండ్‌షిప్‌సొసైటీలో సోవియట్-భారత స్నేహ సంఘం కార్యవర్గం ఆధ్వర్యాన డిసెంబరు 28 వ తేదీన స్వర్ణోత్సవ సభ జరిగింది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కాళీశంకర్ ఖుర్లా ప్రసంగించారు

సోవియట్ - భారత స్నేహ సంఘం కార్యవర్గ సభ్యులు, సంఘం అధ్యక్షులు నికొలాయ్ గోర్డీన్‌లు ప్రసంగించారు

ఓరియంటల్ స్టడీస్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన సమావేశంలో శ్రీ ఎస్ జి సర్దేశాయ్ తదితరులు ప్రసంగించారు

రామన్నపేట తాలూకాలో పార్టీ స్వర్ణోత్సవాల ఉత్తేజం

గ్రామ గ్రామాన పూరేగింపులు, సభలు

మోత్కూరు జనవరి 7

నల్గొండజిల్లా రామన్నపేట తాలూకాలో గ్రామగ్రామాన సమధికోత్సాహంతో కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాలు జరిగాయి ఉత్సాహంతో, ఉత్తేజంతో ఉరేగింపులు, బహిరంగ సభలు జరిపారు

మోత్కూరు, కప్రాయపల్లి తుర్కపాలకుర్రహింబాన్ పేట ఆత్మకూరు, కాపేపల్లి పెద్దపురం, తుర్కపల్లి, కూరెళ్ళ పుల్లయగూడెం, పారుపల్లి, దుప్పెల్లి, మూసివల్లి కొరటికల్లు, సుద్దాల మోహన్ పల్లి, మరిపడిగ, తేరాల, తుక్కాపురం అమ్మనబోలు, ఎల్లారెడ్డి గ్రామాలలో అరుణ ఎజాకాలను ఎగరవేసి, పూరేగింపులు జరిపారు.

25 వ తేదీన ఖ్రాయపల్లి గ్రామంలో, 26 వ తేదీన రహింబాన్ పేటలో, మోత్కూరులో, సుద్దాల గ్రామంలో బహిరంగసభలు జరిగాయి సభలలోను అరుణ ఎజాకాల ఆవిష్కరణ సందర్భాలలోను కమ్యూనిస్టు నాయకులు శ్రీ డి సత్తిరెడ్డి, తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ దోన్నయాగిరి, సహాయ కార్యదర్శి శ్రీ జి యాదగిరిరెడ్డి శ్రీ చాంద్ పార్టీ స్వర్ణోత్సవాల ప్రాముఖ్యతను, పార్టీ నడిపిన పోరాటాలను వివరించారు

ఈ సందర్భంగా తెలంగాణా పోరాట కాలంలో పనిచేసిన 17 మందిని శాలువలతో సన్మానించారు సన్మానితులలో ప్రఖ్యాత కళాకారుడు రచయిత సుద్దాల హన్మంతు వారి సతీమణి జానకమ్మ తదితరులున్నారు.

బోధ్ తాలూకాలో 40 గ్రామాల్లో సైకిల్ ర్యాలీ

భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భముగా బోధ్ తాలూకాలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన డిసెంబరు 20 మండలాలకు గాను 26 వరకు 170 కి మీ దూరము 40 గ్రామాలకు పార్టీ 60 వ వార్షికోత్సవ ప్రాముఖ్యతి, ప్రజల కర్తవ్యాన్ని వివరిస్తూ పార్టీ పంచదేశాన్ని 10 సైకిళ్ళతో జె బాపురెడ్డి నాయకత్వాన వెళ్ళిన ర్యాలీ అందించింది ప్రతి గ్రామములో ప్రజలు అత్యంత ఉత్సాహపూరితంగా దివ్వెలతో పైకిలు ర్యాలీకి స్వాగతం పలికారు దారాలు అన్ని గ్రామాలలో గ్రూపు మీటింగులు బహిరంగ సభలు ఏర్పాటు చేయాలనీ పైకిలర్యాలీ అక్టోబరు 26 వ తేదీన బోధ్ పట్టణము నకు చేరి 1000 మందితో ప్రదర్శనమైన బహిరంగ సభ జరిగింది. బహిరంగసభకు శ్రీ ఎ గుండేపు అధ్యక్షత వహించగా తాలూకా పార్టీ నిర్మాణానికు పాన సన్మానము కలుగజేసింది బహిరంగసభలో శ్రీ ఎ బాపురెడ్డి (జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి), శ్రీ పి రాజిరెడ్డి (జిల్లా కార్యవర్గ సభ్యులు) శ్రీ ఎస్ రాందాస్ (జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు) శ్రీ యస్ సన్నారెడ్డి (తాలూకా ఎస్సిటి కార్యదర్శి) భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు

ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుండి వచ్చిన విద్యార్థులు ఆర్యా, అఖిలా లాజిక్, అమెరికాలకు చెందిన దేశ విద్యార్థులు సోవియట్ కామ్‌సోమోల్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో

రాజమండ్రి తుఫాను బాధితుల కాలనీలో యిళ్లు యిచ్చిం దెవరికి?

పేదలపై మార్క్సిస్టుపార్టీ నాయకుల మక్కువ' కుమచ్చుతునక

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి జనవరి 10

రాజమండ్రిలో తుఫాను బాధిత కుటుంబాలకు పునరావాసానికై నిర్మించబడిన కాలనీలో ఇండ్లు 'టాయింపులో మార్క్సిస్టుపార్టీ నాయకమ్మన్యుల పంపకపు దుష్ట కిరంయిళ్ళ దోణి బహిర్గతమైంది

మార్క్సిస్టుపార్టీ మహిళా నాయకురాలు యీ కాలనీ కమిటీ కార్యదర్శి

ఇటీవల 3 సంవత్సరాలక్రితం తుఫాను వచ్చినపుడు రాజమండ్రి సెంట్రల్ జైల్ వెనుకవైపు కాల్వగట్టు మీద ఎక్కిన గాంధీ ప్రకాశం నగర్ ఎదుటవుండే ఖాళీ స్థలంలో ఎత్తుగా తుఫాను బాధితుల సహాయంగా కాలనీ నిర్మించింది అందులో రెండేసి గదులుగల 40 ఇండ్లను నిర్మించింది ఈ ఇళ్ళలో ఒక్కొక్క గదిని ఒక్కొక్క కుటుంబానికి యివ్వటం జరిగింది

ఈ కాలనీ వ్యవహారంపై కాలనీలో కాపురముంటున్న శ్రీ బండారు వెంకటేశ్వర్లు, మార్క్సిస్టుపార్టీకి చెందిన దర్శా డ్రైవరు కాలనీ కమిటీ సభ్యుడు శ్రీ పిల్లా నారాయణ మార్క్సిస్టుపార్టీ వారి జులుంవల్ల ఇండ్లు పోయిన శ్రీ ఇల్లపు కన్నయ్య లిఖిత పూర్వకంగా యీక్రింది విషయాలు తెలియజేశారు

ఈ కాలనీ నిర్మాణం జరిగాక గోదావరి గట్టు పుష్కరాల పేటకి చెందిన సుమారు 42 మందికి ఈ కాలనీలో ఇండ్లు ఇస్తాం చారు మీ తాతా ఇస్తు శ్రీమతి కృష్ణకుమారి, ఈ ప్రాంతానికిచెందిన మునసబు లాలూ చీగా తమ ఇష్టం వచ్చిన వారికి ఇస్తాం చారు.

ఇందుకు సంబంధించిన అదికార్లు ఈ ఇండ్లలోకి వచ్చినవారు తుఫాను బాధితు లేనే కాదా అని కూడా విచారించడం జరగ లేదు ఈ ఇండ్లలో 30 మందికి పట్టాలు వచ్చాయి మొదట యీ కాలనీలో ప్రవేశించినవారు కొందరు బొడుగూరిలో కాపురం వుంటున్నారు

కొంతమందికి ఎడ్డణంలోను ఇతరత్రా మెడిలు దారాలూ, ఇచ్చువున్న కారణంగా ఇక్కడి కాపురం వుండటంలేదు

మార్క్సిస్టుపార్టీకి చెందిన శ్రీ రెడ్డి గంగారాం పేర ఇక్కడి ఇలు వుంది అయిన కొయంబత్తూరులో వుంటున్నాడు (పట్టణంలో ఇండ్ల వున్నవారికి ఈ కాలనీలో మార్క్సిస్టుపార్టీవారు, మునసబు ఇండ్లు ఇచ్చినందుకు విరసనగా వీరి అన్యాయాలను ఎండిస్తూ శ్రీ రెడ్డి గంగారాం గారంలో తూర్పుగోదావరిజిల్లా కలెక్టరుగారికి రిపోర్టు ఇవ్వడంకూడా జరిగింది)

గొడుగుల సూర్యారావు, అతని ముగ్గురు సోదరులకు తాం పేటలో పేర వుంది ఇక్కడి ముగ్గురికీ ఇండ్లు ఇచ్చారు శ్రీమతి తాన్తి వెంకాయమ్మ, శ్రీ కొల్లి రాజన్న సర్వేషు, వీరికి డాబాలు వున్నాయి కూడా ఇండ్లు ఇచ్చారు శ్రీ కోటంపెట్టి సత్యనారాయణ తండ్రి మునసయ్యకి తుమ్మలావలో దాబా వుంది అయిన సత్యనారాయణకి ఇక్కడి ఇలు ఇచ్చారు అలాగే బొడ్డూరు సూరకాలమ్మకి కూడా ఇల్లు వుండగా ఇక్కడ ఇచ్చారు

నిరంకుశత్వం

అంతేకాక ఇల్లపు కన్నయ్య అనే వ్యక్తి ఈ కాలనీ నిర్మాణం నాటినుండి రెండుసంవత్సరాలుదాచ్చేశాగావుంటూండగా ఇక్కడి 2/3 వెంబరు ఇల్లు కేటాయించబడింది నాల్గుసేలలవాడు కన్నయ్య తల్లికి జబ్బుచేసిన కారణంగా కనుపూరుగ్రామానికి వెళ్ళారు

తిరా కన్నయ్య తిరిగి తన ఇంటికి వచ్చేసరికి అదివరకు 29/2 నెంబరు ఇంటిలో వున్న అల్లి అప్పలస్వామి కన్నయ్యఇంటిని ఆక్రమించుకుని వుండడం జరిగింది

కన్నయ్య వూరిలో లేని తరుణంలో మార్క్సిస్టు కృష్ణకు మారి ఆదేశంపై ఆ పార్టీకిచెందిన రెడ్డి సూర్యారావు, మెండి వీరాస్వామిలు కన్నయ్య ఇంటి తాళం బద్దలుకొట్టి అప్పలస్వామికి ఆ యింటిని వశపరిచారు

ఆ సమయంలో అక్కడి పెద్దలు కన్నయ్య వూరిలో లేని తరుణంలో ఆ విధంగా చేయరాదు అక్రమమని చెప్పినా వారు వినలేదు కన్నయ్య కృష్ణకుమారి ఇంటికి వరసగా బదురోజులు వెళ్ళి తన ఇంటిని బలవంతంగా అక్రమించివేయరాదు అక్రమమని తన ఇంటిని తనకు యిప్పించమని ప్రాధేయపడ్డాడు.

కృష్ణకుమారి కన్నయ్యను చీదరించుకుని గుమ్మం దిగమని కసిరికొట్టింది కన్నయ్య తాను అక్కడి విరాహోదిక్క చేస్తానని కూడా చెప్పడం జరిగింది అయినా అమె హృదయం కరగలేదు

చివరికి ఈ అక్రమాన్ని గురించి కన్నయ్య కాలనీలో కాపురం వుండే మరి కొందరు పెద్దలూ కాలనీ కమిటీ అధ్యక్షురితో సహా అధికారులకు రిపోర్టు ఇచ్చి న్యాయం కలుగ చేయమని కోరారు

శ్రీమతి కృష్ణకుమారి వదణంలో ఇండ్లువున్నవారికి కాలనీలో ఇండ్లు ఇప్పించిన విషయాన్ని కూడా విచారించమని తమ రిపోర్టులో కోరడం జరిగింది

ఈ కాలనీలో నేకాక మల్లయ్యపేట వద్దగల ఆనందవగరం కాలనీలోకూడా పెత్తనం వెలగ బెడుతున్న మార్క్సిస్టుపార్టీ కృష్ణకుమారి అధ్యాన్న ఎన్నో తతంగాలు జరిగాయని తెలుస్తోంది.

ప్రతుత్వాధికారులు వెంటనే ఈవిషయంలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

తూ॥గో॥జిల్లా అంతర్ పాఠశాలల పోటీలు

కాకినాడ జనవరి 9

తూర్పుగోదావరిజిల్లా ఏ'షన్ ఆధ్వర్యాన జిల్లా పరిషత్ ఆవరణలో కళలు వక్తృత్వం పాటలు నాటకాలలో అంతర్ పాఠశాల పోటీలకు ఇనిసె 30 న ఎంప్లాయిమెంట్ మంత్రి శ్రీ లక్ష్మీ దాసు ప్రారంభోత్సవం చేస్తూ మాతన పట్టం ఎకరం జిల్లా పరిషత్ చైర్మన్‌కు మరిన్ని అధికారాలివ్వవలసివున్నదని.

పాఠశాల విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్ వి పి పి కె సత్యనారాయణరావు చేసిన కృషిని అభినందించారు

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు

ముగింపు సమావేశం యీ నెల 7 వతేదీ 2 గంటలకు జిల్లా పరిషత్ మీటింగుహాలులో జరిగింది

ఆంధ్ర పవర్ లీడ్ ఆస్టస్ శ్రీ అవుల సాంబశివరావు ముగింపు ప్రసంగంచేసి విజేతలకు బహుమతులందజేశారు

ఈ సందర్భంలో శ్రీ సాంబశివరావు ప్రసంగిస్తూ పిల్లలలోని కళాభివేశాన్ని అభినందిస్తూ యిటువంటి పోటీలయినకముందు కూడా నిర్వహించాలన్నారు ఉచితంగా ప్రాథమిక పెకండరీ విద్యలు ప్రాథమిక హక్కులలో ఒక భాగం కావాలన్నారు

విద్యార్థులను తయారుచేసే విద్యావిధానాన్ని మార్చాలని వృత్తివిద్యకుప్రాధాన్యత నివ్వాలని అన్నారు

ఈ సభకు పరిషత్తు చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు

కొవ్వూరు పంచాయతీ భవన ప్రారంభం

అంతకుముందు మంత్రి శ్రీ లక్ష్మణదాసు రు 16000 తో నిర్మించబడిన కొవ్వూరు పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు

గామ సర్పంచ్ శ్రీ తిరుమంగెట్టి సత్యనారాయణ గ్రామ విద్యుద్దీకరణకై నిధులు మంజూరు చేయాల్సిందిగా మంత్రినికోరారు

ముందుగా సామర్లకోట సమితి అధ్యక్షులు శ్రీ ఎస్ వి సోమరాజు స్వాగతం చెప్పారు. శ్రీ చెడుకుపాడు వెంకటరత్నం (ఏం ఎల్ ఎ) అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సత్యనారాయణరావు కూడా మాట్లాడారు. (వి. వి.)

నల్లగొండలో "భారతీయ మహిళలు" ఫొటో ప్రదర్శన

నల్లగొండ జనవరి 11

అంతర్జాతీయ మహిళా సంవత్సరం ముగింపు సందర్భంగా నల్లగొండ క్షేత్ర ప్రచారకళాశాల ఆధ్వర్యాన గత నెల 31 వ తేదీన జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "భారతీయ మహిళలు" అను ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

ఈ ప్రదర్శనను జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి శ్రీ నులేఖాలే ప్రారంభించారు.

తొలుత గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అతిథులకు స్వాగతం ఎలికారు

క్షేత్ర ప్రచారకాశాల అధికారి శ్రీ ఆర్. ఆర్ రావు ప్రదర్శనమొక్క ప్రాముఖ్యతను వివరించారు.

శ్రీకాకుళం జిల్లాలో నూతన ఉత్తేజంతో పార్టీ స్వర్ణోత్సవాలు

పార్టీ నూతన శాఖలు, ప్రజా సంఘాల నిర్మాణం

శ్రీకాకుళం, జనవరి 9

శ్రీకాకుళంజిలాలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, సభ్యులు సానుభూతిపరులు నూతనోత్తేజంతో పార్టీ స్వర్ణోత్సవాలు జరుపుకొన్నారు

డిసెంబరు 25 వ పార్వతీపురం తాలూకా తుంబిలం పెటలో ఎంతో వైభవంగా స్వర్ణోత్సవాల సభ జరిగింది

జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ టి. శివప్రసాదమ తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వాసుదేవరెడ్డిని బ్యాండుమేళాలతో పూరేగింపుగా సభాస్థలికి తీసుకుపోయి సన్మానించారు

శ్రీ అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు శివప్రసాద్, వాసుదేవరెడ్డి పార్టీ చరిత్రను పోరాటాలను వివరించారు

గోటివాడలో నూతనశాఖ

డిసెంబరు 26 వ పార్వతీపురం ఎజెన్సీ గోటివాడ గ్రామంలో శ్రీ మండంగి అర్జున అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు శివప్రసాద్ వాసుదేవరెడ్డి ప్రసంగించారు

ఈ సందర్భంగా 21 మంది సభ్యులతో పార్టీ నూతన శాఖను ఏర్పాటు చేసుకున్నారు రైతులు, మహిళా సంఘాలను కూడా నిర్మించుకున్నారు

అక్కుపల్లిలో 40 మందిచే పార్టీ సభ్యత్వ స్వీకరణ

పెక్కిలి తాలూకా అక్కుపల్లిలో పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా డిసెంబరు 25న 40 మంది సభ్యులు పార్టీ సభ్యత్వాలను ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ శివప్రసాద్, తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ కాసర చిన్నబాబు పార్టీ చరిత్రను వివరించారు.

గతంలో ఈ గ్రామంలో 9 మంది మాత్రమే పార్టీ సభ్యులుగా వున్నారు.

పార్టీ నిధికి 3 బస్తాల ధాన్యం

పార్టీ స్వర్ణోత్సవాల సమధికోత్సాహంతో పెక్కిలి తాలూకా పెక్కిలిపట్టణం, బంగారుపుట్టి తదితర గ్రామాల పార్టీ సభ్యులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు సుమారు 200 మంది అరుణ ఎజాకాలు చేబూని ఊరేగింపుగా వెళ్ళి వరికోతల కొసి తద్వారా వచ్చిన 3 బస్తాల ధాన్యాన్ని పార్టీ నిధికి సమర్పించారు ఈ కార్యక్రమానికి తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ చిన్నబాబు యువజన విద్యార్థి నాయకులు పిడ్డిపు ప్రభులాదొర, బాబు జగన్నాధరావు, రెడ్డి అప్పలస్వామి మల్లా గోవిందరావు నాయకత్వం వహించారు

బొడ్డవలస, రజిలి గ్రామాల్లో సూతన శాఖలు

తమ పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ శివప్రసాద్, వార్వతీపురం తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వాసుదేవరెడ్డి, శ్రీ మండంగి అర్జునల నాయకత్వాన గ్రామ గ్రామాన పార్టీ స్వర్ణోత్సవాల ప్రచారం జరిగింది

ఈ సందర్భంగా బొడ్డవలసగ్రామంలో పార్టీ సభ్యులతో శ్రీ కమ్యూనిస్టు కార్యదర్శిగా రజిలి గ్రామంలో శ్రీ విడికి పైడిగా కార్యదర్శిగా పార్టీ నూతన శాఖలను ఏర్పాటుచేశారు

గిరిజన వ్యవసాయ కార్మిక సంఘాలను కూడా ఏర్పాటుచేశారు

పాలకొండి గ్రామంలో శ్రీ టి హయగ్రీవాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 40

విశాఖ బి.హెచ్.పి.వి.కి సబ్ మెరిన్లఉత్పత్తి స్థాయి

విశాఖపట్నం జనవరి 11

విశాఖపట్నంలోని భారత హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ కర్మాగారం ప్రస్తుతం సబ్ మెరిన్‌లను నిర్మించే స్థితిలో వుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ సర్దార్‌రావు తెలియజేశారు.

శ్రీ రావు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తీవ్రమైన ఒత్తిడికి తట్టుకొనే సబ్ మెరిన్ భాగాన్ని నిర్మించగల శక్తి ఆ సంస్థకు వుందని ఆయన తెలిపారు.

సబ్ మెరిన్‌తోసహా తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోగల నౌకలకు డిజైను సరఫరాచేసే అర్హత యిచ్చినట్లయితే తమ సంస్థ యింత నీడ్లు బాటిని ఉత్పత్తి చేయగలదన్నారు.

సముద్రతీరంలో నూనె ఉత్పత్తి ప్రారంభించినప్పుడు తమ సంస్థ ప్రధాన పాత్రను నిర్వహించగలదని అన్నారు రాబోయే 10 సంవత్సరాలలో భారతదేశానికి నూనె అన్వేషణకు సముద్రంలో నూనె అన్వేషణకు ఉపయోగించే 100 'ప్లాట్‌ఫారాలు' అవసరమౌతాయని అన్నారు. ఇందుకు అవసరమగు సాంకేతిక పరిజ్ఞానం తమ సంస్థకు వుందని అన్నారు.

తమసంస్థ ప్రస్తుతం అణుశక్తిరంగంలో పెద్ద యెత్తున ప్రవేశించిందని చెప్పారు అణువిద్యుత్‌శాలకు అవసరమగు పరికరాలను ఉత్పత్తి చేయటానికి రు 100 కోట్లతో తమ సంస్థను విస్తరించనున్నామనిఅన్నారు

తూత్తుకుడి, కోటలలో నిర్వహిస్తున్న "భారజల" కర్మాగారాలకు అవసరమగు పరికరాలను సరఫరా చేశామని అన్నారు.

కల్పాకం అణువిద్యుత్ కేంద్రానికి అవసరమగు పాస్ట్రీడిర్ సెస్టరియా కర్మను తమ సంస్థ నిర్మించనున్నదని అన్నారు

నరోరా ప్లాంటు తరువాత దేశంలో నిర్మించబోయే అణువిద్యుత్ కేంద్రాలకు అవసరమగు పరికరాలను సరఫరా చేయగలమని అన్నారు

వర్తమాన దేశాలకు ఆర్థికసాయం పంపు: పశ్చిమ దేశాల నిరాకరణ

జమైకా జనవరి 11

తమతమ దేశాల ఆర్థికాభివృద్ధికి ఆర్థిక సహాయం చేసేందుకు పారిశ్రామిక దేశాల నుండి నిర్దిష్టమైన హామీని పొందటంలో వర్తమాన దేశాల ఆర్థిక మంత్రుల సమావేశం విఫలమైనట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ కాంక్షాత్మక కమిటీ సమావేశానికి హాజరౌతున్న ఆర్థిక మంత్రుల సమావేశంలో యీ విషయంపై ఏకాభిప్రాయానికి వారు రాలేక పోయారని తెలుస్తున్నది నిన్న సాయంత్రం సమావేశానంతరం విడుదలచేసిన ప్రకటన ఈ విషయాన్ని తెలియజేస్తున్నది అనుకున్న దానికంటే ఒకరోజు ముందుగానే సమావేశం ముగిసింది

పలు వర్తమాన దేశాల ఆర్థికమంత్రులు అసంతృప్తిని ప్రకటించినప్పటికీ, ఐదారు కోట్లు ఆర్థికమంత్రి ఈ విషయంలో ఓర్పుతో ఉండాలని భావిస్తున్నామని అన్నారు.

దారిద్ర్యంలో మునిగివున్న లక్షలాది ప్రజల సమస్యలను పరిష్కరించాలని అర్థం చేసుకొనే సమయం రాకపోయినదని ఆయన అన్నారు లక్షలాది ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచటానికి సహాయం చేయవలసిన అవసరాన్ని సంపన్న దేశాలు గుర్తించగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు విరాళాలను పెంచాలని సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని అమెరికా పూర్తిగా బలపరచ లేదని ఆయన అన్నారు

న్యూఢిల్లి, జనవరి 11

ఢిల్లీ పరిశ్రమల అప్రెంటిస్‌ల యూనియన్ అధ్యక్షులుగా యు. ఎస్ ఐ ప్రత్యేక విలేకరి శ్రీ ఆర్. రంగరాజన్ నిన్న ఎన్నికయ్యారు.

విషం పుచ్చుకుని ముగ్గురి మృతి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు జనవరి 10

భార్య దుర్వ్యవహారాలకు గురి అవటంవల్ల విరిగి వేసారిన 21 సంవత్సరాల యువతి, ఇద్దరు ఎనిమిదిల్లలకు విషం ఇచ్చి తినుకూడా తీసుకొని ఆత్మహత్య చేసుకున్న దారుణమైన ఉదంతం తెలియవచ్చింది

కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి సుబ్బలక్ష్మిదేవి, ఏడ్నాంజలి అనే నాలుగు ఏండ్ల బాలిక, చంద్రశేఖరరెడ్డి అనే రెండు సంవత్సరాల బాబుకు ఎండిన్ ఇచ్చి ఆ తరువాత తాను కూడా తీసుకొంది ముగ్గురిని సంధ్యాలలో ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు గాని, ప్రయోజనం లేకపోయింది మంగళవారం నాడు ఈ దుర్ఘటన జరిగింది

అశ్రమ పాఠశాల భవనానికి శ్రీ కె. బి. లాల్ శంకుస్థాపన

బొజ్జగూడెంలో

ఖమ్మం జనవరి 11

ఖమ్మంజిల్లాలోని బొజ్జగూడెం గిరిజన గ్రామంలో 40 వేల రూపాయలతో నిర్మించే ఆశ్రమ పాఠశాల భవనానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెండవ కార్యదర్శి శ్రీ కె బి లాల్ శంకుస్థాపన చేశారు

ఇలెందు తాలూకాలోని నుదిచర్ల గ్రామం లోనిమహిళామండలి భవనానికి కూడా ఈనెల 9 వ తేదీన శంకుస్థాపన చేశారు.

వందాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పున్నం రామచంద్రయ్య అతిథులను స్వాగతం పలికారు

అనంతరం శ్రీ కె బి లాల్ ఇలెందు లోని పారెస్టు పాఠశాలలో 72 వేల రూపాయల ఖర్చుతో నిర్మించే లెక్చరర్ హాలుకు శంకుస్థాపన చేశారు

ఇలెందు తాలూకాలోని 5 గ్రామాల గిరిజన, హరిజనులకు 79 మందికి ఇండ్లస్థలాల పట్టాలు 81 మందికి భూమిపట్టాలను పంచిపెట్టారు

దీర్ఘకాల పరిమితిపై వ్యవసాయ కార్యకలాపాలకుగాను 31 మంది వెనుకబడిన తరగతుల వారికి 60 వేల రూపాయలను రుణాలుగా యిచ్చారు

పారెస్టు పాఠశాలలో శ్రీ కె బి. లాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గిరిజన యువకుల కోసం చేపట్టిన ఈ పథకాలు గిరిజనుల ఆర్థిక పరిస్థితులలో విప్లవాత్మక మార్పులు తీసుకొగలవని ఆయన అన్నారు

గిరిజనులను సాంఘిక, ఆర్థిక రంగం ఇతర విషయాలలో అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ఆర్థికంగా ఇతరత్రా సహాయం చేయటానికి తోడ్పాటు కృషి చేస్తుందని ఆయన అన్నారు

ఖమ్మం జిల్లాలో గిరిజనుల సంక్షేమానికి తీసుకొన్న చర్యలపట్ల జిల్లా కలెక్టరికి ఇతర జిల్లా అధికారులకు శ్రీ కె బి లాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణపొందిన వారికి వెయ్యి రూపాయల విలువయ్యే అరుదైన ఎర్రకర్రలను పంచిపెట్టారు

సమగ్రాభివృద్ధి గిరిజన సంస్థవారిచ్చిన ఆర్థిక సహాయంతో పారెస్టు డిపార్టుమెంటు వారు యీశిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవానికి కలెక్టర్ శ్రీ పి బి ఆర్ కె. ప్రసాది అధ్యక్షత వహించారు.

పారెస్టు పాఠశాలప్రిన్సిపాల్ శ్రీ పి ఎస్. రావు అధ్యక్షుడు స్వాగతం పలికారు

ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎస్ఎం ఖమ్మం జిల్లాలో గిరిజనుల అభివృద్ధికిగాను తీసుకున్న పథకాల ప్రాముఖ్యాన్ని వివరించారు.

డి ఆర్ వో శ్రీ జెనర్జీ, ఇలెందు ఎల్. ఎం పి ప్రెసిడెంటు శ్రీ ఎల్ వెంకటేశ్వర రావు ఇతరజిల్లాఅధికార, అనధికారులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు

ఖమ్మంలో జరిగిన సమావేశంలో జిల్లాలో అమ్మల కార్యక్రమాలపై, సాగరి ఎడమ కాల్వక్రింద అయకట్టు ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ కె బి లాల్ సమీక్ష చేస్తూ కార్యక్రమాలను వేగవంతం చేయాలని హెచ్చరించారు. ప్రాజెక్టు నిర్వాహకులు శ్రీ నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

(వి. వి)

"నీళ్ళతో భూస్వాముల వ్యాపారం"

బూర్గంపాడు, జనవరి 10

ఖమ్మంజిల్లా బూర్గంపాడు తాలూకా శ్రీధర గ్రామానికి రెండు వర్షాంగుల దూరంలోగల "ఎల్లారెడ్డి చెరువు" నీటిని భూస్వాములు అమ్ముతున్న మాటన తెలియవచ్చింది ఈ చెరువు ప్రభుత్వానికి చెందినది అయితే గామ మాలీపటేల్ శ్రీనివాస్ మొహిద్దీన్ దొరస్వామి శ్రీ మెరూజ్ హుసేన్‌లు ఈనెల 6 వ తేదీన చెరువు తూమును మూసివేశారు

ఎకరాకు రు 40 లకొప్పున ఇచ్చినట్లయితే నీటిని వదలమని చెరువు క్రింద గల రైతులను బెదిరిస్తున్నారు

కొందరు రైతులు వారికి భయపడి ఎకరాకు రు 40 లకొప్పున చెల్లించినట్లు తెలుస్తున్నది

ఈ విషయమై రైతులు కాపాడాలని ఫిర్యాదు చేశారు (వి. వి)

8 వేల మందికి ఉపాధి సౌకర్యం

హైదరాబాదు, జనవరి 10

రాష్ట్రంలో విభిన్న ఎతకాలక్రింద 8 వేల మంది సాంకేతిక నిపుణులు, విద్యుద్యోగ గ్రాడ్యుయేట్లకు ఉపయోగపడేలా ఉపాధి కల్పించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మొన్న శుక్రవారం తెలియజేశారు

అఖిల భారత వారిగ్రామిక ఎగ్జిబిషన్‌లో రాష్ట్ర పెవిలియన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టాలులు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విషయాన్ని తెలియజేశారు

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవానికి రాష్ట్ర చేనేత వస్త్రాలశాఖ మంత్రి శ్రీ కె వి కేశవులు అధ్యక్షత వహించారు

శ్రీ కె. వి కేశవులు మాట్లాడుతూ పట్టు పరిశ్రమ, పట్టు వస్త్రాలకు అభివృద్ధి ఎరి చేయడంగాను ఒక్కొక్క గిరిజన ఆఫీసరికు ఒక గ్రామం బాధ్యతను అప్పగించే ఒక పథకం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు.

పట్టు పురుగుల పెంపకానికిగాను అధిక హెక్టార్ల భూమిని మల్బరీ సాగుకిందికి తీసుకురావటం జరుగుతుందని మంత్రి తెలియజేశారు

ఫిబ్రవరి 15 లోగా రెండు కాంగ్రెస్‌ల విలీనం

తమిళనాడులో

మద్రాసు, జనవరి 11

తమిళనాడులో రెండు కాంగ్రెసుల విలీనానికి లాంఛనప్రాయమైన ఆమోదం తెలియజేయటానికి ఫిబ్రవరి 15 లోగా "ఐక్యతా సభను" ఏర్పాటు చేయాలని విలీనవాదులైన తమిళనాడు సింకేట్ కార్యవర్గం నిర్ణయించింది

కార్యవర్గం ఆమోదించిన తీర్మానాలను అధ్యక్షులు శ్రీ వి. మాధవన్‌పిళ్ళే నేడు విడుదల చేశారు

మద్రాసులో జరిగే సమావేశంలో ప్రసంగించేందుకు ప్రధాన మంత్రి, కాంగ్రెస్ అధ్యక్షులు యితర నాయకులను ఆహ్వానిస్తామని ఆయన అన్నారు. వీలైనంత త్వరలో రెండు పార్టీలు విలీనం కావాలని కార్యవర్గం తీర్మానించింది.

విలీనానికి సంబంధించిన అంశాలను కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించేందుకు కార్యవర్గం శ్రీపిళ్ళైకు అధికారం యిచ్చింది.

విలీనానికి సంబంధించిన తీర్మానాన్ని గురించి ప్రధానికి, కాంగ్రెస్ అధ్యక్షుకి ఇప్పటికే తెలియజేయడం జరిగింది

రాష్ట్రంలోని 80 శాతం సింకేట్ కార్యకర్తలు విలీనానికి సుముఖంగా వున్నారని అన్నారు

తమిళనాడుకు కేంద్ర సాయం తగ్గుదల

కరుణానిధి ప్రకటన

మద్రాసు, జనవరి 10

గత ఏడేళ్ళ నుంచి తమ రాష్ట్రంలో అభివృద్ధి ఇచ్చ పెరిగిపోతుండగా కేంద్రం అందిస్తే సహాయం మాత్రమే తరిగిపోతున్నదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఇక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

మొదటి పంచవర్ష ప్రణాళికలో 10 శాతం మేరకు ఉన్న కేంద్ర సాయం 2 వ ప్రణాళికాకాలం నాటికి 9 శాతానికి, 3 వ ప్రణాళికా కాలంనాటికి 7.4 శాతానికి 4 వ ప్రణాళిక సమయానికి 5½ శాతానికి అది ఎగిరిపోయిందని ఆయన అన్నారు

నిరుడు వార్షిక ప్రణాళిక మొత్తం రు 112 కోట్ల మేరకు ఆమోదించబడగా రాష్ట్ర ప్రభుత్వం రు 142 కోట్లు ఖర్చు పెట్టాయని శ్రీ కరుణానిధి అన్నారు

తమ రాష్ట్రంలో గత పదేళ్ళుగా తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు.

గ్రామీణ మురికివాడల తొలగింపు పథకం పారిజన్ గృహ నిర్మాణ కార్యక్రమాలు వగైరాలను అమలు ప్రభుత్వం అయిష్టంగా నిర్వహించిందన్నారు

రాష్ట్రపతి బొంబాయి రాక

బొంబాయి జనవరి 10

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ పక్షపాతంగా నేడు బొంబాయి చేరుకున్నారు.

ఆయన బొంబాయిలో మూడు రోజుల పాటు ఉంటారు రేపు బొంబాయి రేవు వద్ద భారత నౌకాదళ విన్యాసాలను ఆయన తిలకిస్తారు

ప్రత్యేక విమానంలో దిగిన ఆయనకు బొంబాయి విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ అలియా పరీజంగ్, ముఖ్యమంత్రి శ్రీ ఎస్ బి చవాన్, రాష్ట్రమంత్రిమండలి సభ్యులు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు రజనీపటేల్ ప్రభృతులు స్వాగతం పలికారు

అంతకు ముందు రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ యూత్ కాంగ్రెసు నాయకులు శ్రీ సంజయ్ గాంధీలు మరో విమానంలో బొంబాయి చేరుకున్నారు

బాండ్లలో మదుపు

స్వచ్ఛందంగా వెలడించిన సొమ్ములో కొంతభాగం

న్యూఢిల్లి, జనవరి 10

ఇటీవల స్వచ్ఛందంగా వెల్లడి చేసిన సంపదలో కొంత భాగాన్ని ప్రకటించిన నాటినుండి 30 రోజులలోపల, 1985 సంవత్సరంలో చెలామణిలో ఉద్దేశించిన భారతప్రభుత్వ వారి బాండ్లలో మదుపు చేయవలసి వుంటుంది.

ఈ మదుపు సొమ్ముకు 6 3/4 శాతం చొప్పున వడ్డీ లభిస్తుంది

ఒక వ్యక్తి 30 రోజులలోపల యీ విధంగా మదుపు పెట్టనట్లయితే అ వ్యక్తి తన సంపద లెదా, ఆదాయం గురించి చెబినన 'డిక్లరేషన్' చెల్లకుండా పోతుందని నేడు ఒక అధికార పత్రికా ప్రకటనలో స్పష్టం చేయబడింది

అర్థినెన్స్‌లోని సెక్షన్ 3 (1) క్రింద గుప్త ఆదాయాన్ని వెల్లడించిన సందర్భాలలో వెల్లడి చేయబడిన మొత్తం సొమ్ములో 5 శాతాన్ని బాండ్లలో పెట్టుబడి పెట్టవలసి వుంటుంది.

అర్థినెన్స్‌లోని సెక్షన్ 15 (1) క్రింద వెల్లడి చేసినవారు తాము ప్రకటించిన పథకం సంపద లేదా విలువలో 20 శాతం మొత్తాన్ని బాండ్లలో పెట్టవలసి వుంటుంది.

కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌లవద్ద హెచ్చరిక బోర్డులు

రైల్వే మంత్రి సమాధానం

న్యూఢిల్లి జనవరి 10

రైల్వే లెవెల్ క్రాసింగ్‌లో ముఖ్యంగా కాపలాలేని లెవెల్ క్రాసింగ్‌లవద్ద ఎమర్జెన్సీ సూచించే హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యత యివ్వాలని కేంద్ర నౌకారవాణాశాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర వారిత ప్రాంతాలను కోరిందని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బూరావింగ్ ఈనెల 6 వ తేదీన లోక్ సభలో తెలియ జేశారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీమతి పార్వతీ కృష్ణన్, శ్రీ ఈశ్వరరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయాన్ని తెలియజేశారు

రైల్వే సరిహద్దులలోగల అన్ని రైల్వే లెవెల్‌క్రాసింగ్‌ల వద్ద రైల్వేలు "స్టాప్" అను సంకేతం గల బోర్డులను కూడా ఏర్పాటు చేస్తున్నాయని ఆయన తెలియజేశారు.

నరసరావుపేటలో యస్.ఐ. అమానుషచర్య

నర్సరావుపేట, జనవరి 10

ఈ రోజు ఉదయం నరసరావుపేట ఏరియా కమ్యూనిస్టు వార్డు కార్యదర్శి శ్రీ వై వెంకయ్య ఒకే కేసు నిమిత్తమై స్థానిక పోలీసు స్టేషన్‌కు వెళ్ళగా ఎస్ఐ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి రామస్వామి దురుసుగా మాట్లాడుతూ, ఆయనను అమానుషంగా చితకబాదారు.

అనంతరం వెంట్రి కానిస్టేబుల్ చిన్న సుబ్బారావు అక్కడకు వచ్చి ఆయనను విచారించగా కోట్టి లాకప్‌లో పెట్టడం జరిగింది. ఫలితంగా కాలు, తొక్కపై తీవ్రమైన దెబ్బలు తగిలాయి

ఈ దుర్వార్తపై వెంటనే విచారణ జరిపి ఆ పనికు బాధ్యులైన యస్ ఐ కానిస్టేబుల్‌ను తక్షణం అన్‌టర్ సస్పెండ్ చేయాలని ఏరియా కమ్యూనిస్టు సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

అంతేగాక, ఈ విషయాన్ని తెలుపుతూ ముఖ్యమంత్రికి, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుకు గుంటూరుజిల్లా సూపరింటెండెంటుకు, శాసనసభలో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణకు టెలిగ్రాంలు పంపడం జరిగింది

రు.61 లక్షల విద్యుత్‌దొంగతనంగా వాడిన కంపెనీపై దాడి

హైద్రాబాద్‌లో

హైదరాబాద్, జనవరి 10

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డుకు నేడు నష్టంకలిగించినట్లు ప్రాథమిక అంచనాలో తేలింది రాష్ట్ర విద్యుత్ బోర్డువిభాగాల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అండి అడ్వైజరు తెలియజేశారు

హైదరాబాదులో నేడు విహారాశుకు అనుబంధంగల ఇంజనీర్లు విద్యుచ్ఛక్తిదొంగతనంగా వినియోగించుకుంటున్న వారిపై దాడులను నేడు తీవ్రతరం చేశారు వారు జరిపిన దాడులలో హైదరాబాదు వనస్థలి మిషెడ్, విద్యుచ్ఛక్తిని దొంగతనంగా వినియోగించుకుంటున్న ఆస్తి దాయకమైన గాధ బయటపడింది. వినిమయదారు మీటరు సీళ్ళు తొలగించి, అనధికారికంగా కృత్రిమ ఎద్దుతులో విద్యుచ్ఛక్తిని వినియోగించుకుంటున్నారు ఆ సంస్థ ఎట్టణంలోని హెచ్ టి వినియోగదారులలో పెద్ద సంస్థ ఆ సంస్థ 1500 కిలోవాట్లగరిష్ట విద్యుత్ కాంట్రాక్టు చేసింది

విద్యుచ్ఛక్తి దొంగ వినియోగదారులపై దాడులు చేసినవారిలో అసిస్టెంటు ఇంజనీర్లు జూనియర్ ఇంజినీర్లు సీనియర్ ఇన్‌స్పెక్టరు వున్నారు సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ నాయకత్వం వహించారు ఐ. ఇ. చట్టం 39 భారత శిక్షా స్మృతి 379 క్రింద పోలీసు కేసు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

గుంటూరులో నాటక పోటీలు ప్రారంభం

గుంటూరు, జనవరి 10

ఆంధ్ర విజ్ఞాన అభివృద్ధి పరిషత్ 12వ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ నెల 9 వ తేదీ సాయంత్రం నుంచి రాష్ట్ర స్థాయిలో నాటక నాటక పోటీలు ప్రారంభమైనవి

ఈ సందర్భంగా జరిగిన సభలో పోటీలను ఆంధ్ర సంగీత నాటక అకాడమి అధ్యక్షులు శ్రీ భుర్మా వేణుగోపాల్ స్వామియాయుడు ప్రారంభిస్తూ పోటీ నిర్వాహకులు ఉన్నవారికి ప్రాముఖ్యతనివ్వక ప్రదర్శనలను సక్రమంగా ప్రదర్శించడానికి ప్రాముఖ్యత నివ్వాలని సూచించారు

ప్రముఖ రంగస్థల నటులు స్వర్గీయ హరిప్రసాదరావు, దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు, బిలిజేలి లక్ష్మీకాంతకవి ముప్పగుణారు గుంటూరులో ఉన్న వించారని శ్రీ గోపాల స్వామియాయుడు పేర్కొని, కారణాంతరాల వలన ఒక నటుడు రాలేకపోతే ప్రదర్శన ఆగకూడదని మరొక నటునిచేత ఆ వేషం వేయించడమో లేదా దర్శకుడే ఆ వేషం ధరించడంలాంటివి సూచించారు

జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. కుప్పుస్వామి సభకు అధ్యక్షత వహిస్తూ తమిళ, మళయాళ నాటక రంగాలు అభివృద్ధి చెందుతున్న తీరులు వివరించి తెలుగు నాటకరంగం పెట్టు లైటింగ్, సంగీతం మున్నగు వివిధ రూపాలలో అధునిక శిల్పాన్ని నాటక ప్రదర్శనలో వినియోగించి నాటకాన్ని పటిష్టం చేయాలని అన్నారు.

అంతకు ముందు ఆకాశవాణి విజయవాడ కేంద్రం నాటక విభాగాధిపతి శ్రీ శంకరమంచి సత్యం స్వర్గీయ శ్రీ వెంకటేశ్వర రావుకు స్వాగతాంజలిని ఘటిస్తూ జీవితమంతా రంగస్థల అభివృద్ధికి అంకితం చేసి చివరి క్షణం వరకు రంగస్థలంపైన ప్రయోగాలు చేస్తూ నాటక కళలో హిమాలయ శిఖరాలను అధిరోహించిన మహా నటుడు స్వర్గీయ శ్రీ వెంకటేశ్వరరావు అని ఉద్ఘాటించారు.

